

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 5 జనవరి 2025 | 12 పేజీలు


### ఆధ్యాత్మిక పట్టణంగా

# వేములవాడ అభివృద్ధికి చర్యలు

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- శివరాత్రి నాటికి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభించాలి
- భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషి
- అంబేద్కర్ జంక్షన్ వద్ద కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు
- వేములవాడ ఆలయ అభివృద్ధి పై రివ్యూ



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధిఅయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పై సంబంధిత (మిగతా 2లో)

### ఇబ్బందులు పెడుతున్న వారి పేర్లు రాసుకోండి

# వడ్డీతో సహా తిరిగిద్దాం

- సిరిసిల్ల నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలతో మాజీ మంత్రి కేటీఆర్
- సిరిసిల్లలో ఏ కుంభకోణం జరగలేదు
- తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం
- కార్యకర్తలకు అండగా సిరిసిల్లలో కూడా లీగల్ టీం
- కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదాం
- ప్రజాప్రతినిధులుగా పోటీ చేసేవారు సమస్యలపై చురుకుగా స్పందించండి.






2లో

### అభివృద్ధి పనులను

2లో

# త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య- సుల్తానాబాద్**

- ఎమ్మెల్యేతో కలిసి పనులను పరిశీలించిన కలెక్టర్



### శివరాత్రి నాటికి ఆలయ అభివృద్ధి,

# విస్తరణ పనులు ప్రారంభించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - రాజన్న ఆలయ అభివృద్ధిపై రివ్యూ

**సూర్య వేములవాడ**

(వివరాలు లోపలి పేజీల్లో)

# విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలి

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెల సత్పతి
- అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు పోటి ప్రపంచంలో వివిధ పోటీ పరీక్షల పట్ల చక్కటి అవగాహన ఉండాలని, వాటిని విశ్లేషించి వాటిలోని విషయాలను సమగ్రంగా ఆలోచించి పోటీ పరీక్షల్లో పాల్గొనాలని విజయం సాధించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెల సత్పతి అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెల సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి.ఎస్ జనార్ధన్ రావు,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, ఇతర అతిథులతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రాంగ ణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ వివిధ పోటీ పరీక్షల నిర్వహణకు, కేంద్రాలకు నిలయమని, చాలామంది విద్యావంతులు ఉన్నారని, మేధావులు పుట్టినటువంటి ప్రదేశం భారతదేశం అని (మిగతా 2లో)



# ఇబ్బందులు పెడుతున్న వారి పేర్లు రాసుకోండి

# వడ్డీతో సహా తిరిగిద్దాం..

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కాంగ్రెస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్న వారి పేర్లు రాసి పెట్టుకోండి, వారికి వడ్డీతో సహా తిరిగిద్దామంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తాను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకుల పేర్లు రాసి పెట్టుకుంటున్నానని, తిరిగి అధికారంలోకి రాగానే వాళ్ల సంగతి చూస్తానని హెచ్చరించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కుంభకోణాలు జరిగాయంటూ లీకులు ఇచ్చి పత్రికల్లో రాయిస్తున్నారన్న ఆయన, ఇక్కడ ఏ కుంభకోణం జరగలేదంటూ స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై హైకోర్టులో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. తమ నాయకులు,కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులను ఎదుర్కొనేందుకు పార్టీ ఆధ్వర్యంలో లీగల్ టీం పనిచేస్తుందని, సిరిసిల్ల నియోజకవర్గంలో కూడా స్థానిక లాయర్లతో లీగల్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు కాదు కదా అర గ్యారెంటీ ని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. తమ



ప్రభుత్వ పదేళ్ల పాలనలో కేవలం నాలుగు లక్షల 17 వేల కోట్లు మాత్రమే అప్పులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలోనే లక్ష కోట్లకు పైగా అప్పులు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 2025 వ సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున ప్రజాప్రతినిధులుగా పోటీ చేయాలనుకునే వారందరూ తమ స్థానిక ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించాలన్నారు. కేసులకు భయపడకుండా ప్రజలకు అండగా ఉంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇకనుండి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నెలకు ఒక కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన కార్యకర్తలకు వెల్లడించారు. తమ ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి కాళేశ్వరం లాంటి మహా ప్రాజెక్టు కట్టామని, ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజ్, మెడికల్ కాలేజ్, కలెక్టరేట్ భవనాలు, గురుకుల విద్యాలయాలు నిర్మించామన్న కేటీఆర్,లక్ష కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ సర్కార్ ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఒకవైపు రాష్ట్రం దివాలా తీసింది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తుంటే బడ్జెట్లో మాత్రం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 1000 కోట్ల మిగులు నిధులు ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం ఏంటో అర్థం కావడం లేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారం నుండి దిగిపోయే నాటికి 5వేల కోట్ల మిగులు నిధులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పథకాలలో అన్నింటికీ కోత పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి గా మారారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఓడిపోవడం కూడా మన మంచికే జరిగిందన్న కేటీఆర్ తప్పొప్పులను సరిదిద్దుకొని మళ్లీ అధికారంలోకి వస్తామన్న ధీమా వ్యక్తం చేశారు.త్వరలోనే బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అన్ని స్థానిక సంస్థలకు కమిటీలు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్ రావ్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, కొండూరి రవీందర్ రావు, పుట్ట మధు, చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ, తోట ఆగయ్య, జిందం చక్రపాణి, జిందం కళ, మంచె శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులతో రివ్యూ నిర్వహించారు.బద్ది పోచమ్మ ఆలయం రినోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ- కోరుట్ల, వేములవాడ పట్టేమ్మ రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వసతుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు.ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వెయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రినోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు.అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబెద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ- కోరుట్ల, వేములవాడ -పట్టేమ్మ కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్ది పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణ అభివృద్ధికి సహకరిస్తా

**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ అభివృద్ధికి సహకరిస్తానని బల్మూరి వెంకట్ జమ్మికుంట కాంగ్రెస్ నాయకులకు హామీ ఇచ్చారు హైదరాబాద్ నారాయణ గూడ లో డాక్టర్ బల్మూర్ వెంకట్ ని వారి స్వగృహంలో జమ్మికుంట కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అలాగే ఎమ్మెల్సీ నిధుల నుండి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు లలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు వారి విజ్ఞప్తికి బల్మూర్ వెంకట్ సానుకూలం



గా స్పందించి జమ్మికుంట పట్టణ అభివృద్ధి పనులకు కోసం తనకు కేటాయించిన నిధుల నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంకట్ ను కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ . సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర ఉన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి పనులను పరిశీలించిన కలెక్టర్**

**సూర్య- సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మూడు నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి రోడ్డు , శివాలయం మెయిన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ నుంచి పాత జెండా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి. ఎం. ఎఫ్. టి, ఎస్.డి.ఎఫ్ కింద మంజూరై చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రెయిన్ పనులు 3 నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కూలిపోయే స్థితికి వచ్చినందున, నూతన భవనం మంజూరైందని, ప్రస్తుత విద్యార్థులను అనువైన మరో భవనానికి తరలించి పాత భవన తొలగింపు పనులు ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలి

*(మొదటి పేజీ తరువాయి)*

గర్వంగా చెప్పుకుని వారు చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థమై నేడు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ప్రత్యేక సౌజన్యంతో విద్యార్థులకు సైన్స్, మ్యాథ్ లో రాణించడానికి, ఖ్యాతి గడించడానికి ప్రముఖ పోటీ పరీక్షల సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని ఫౌండేషన్ ఇస్తున్నామని చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అంశాలలో పట్టు సాధించి విజయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ ఫౌండేషన్ ను బయట పొందాలనుకున్న వారు డబ్బులు వెచ్చించాల్సిందేనని, నేడు వారు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కోచింగ్ అందించడం చాలా గొప్ప విషయమని, ఆదర్శనీయమని కొనియాడుతూ వారి విద్యా సంస్థల్లో క్రమశిక్షణ, నాణ్యత పరంగా చాలా మంచి పేరు ఉందని చెప్పారు. జనార్దన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత, సైన్స్ అంశాలలో పట్టు సాధింప చేయడానికి, భవిష్యత్తులో వారు రాయబోయేటువంటి పోటీ పరీక్షలను మరింత సులభతరం చేయడానికి ప్రాథమికంగా నేడు వారికి ఫౌండేషన్ క్లాసులు ప్రారంభించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఇట్టి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ హితానికై నిర్విరామంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కి, విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ చక్కటి ప్రణాళికలతో విద్యార్థులందరూ విజయాన్ని సాధించాలని చెప్పారు. విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత శిఖరాలను అధిరోహించే విధంగా, కోర్సుల్లో నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులచే అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు కోచింగ్ అందించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విద్యార్థులకు అన్ని కోణాలలో విషయాలను నేర్పించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారని, వారు తీసుకునే చొరవ చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సమన్వయకర్తలు అశోక్ రెడ్డి, నాణ్యత సమన్వయకర్త, జైపాల్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణానికి 56.50 లక్షల రూపాయిలు నిధులు మంజూరు చేసినందుకు గాను పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజాంపురం చందు



ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు తిరుపతి గౌడ్, గుర్రంరాజేందర్ రెడ్డి,వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తోడేటి దేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, సూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ తిరుపతి, మచ్చ రమేష్,గుంటి స్వరూప, పాలూరి ప్రసాద్, కొట్టె చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్, రజాక్,ఎస్ కే మస్తాన్, గంగాధర్, గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీయే లక్ష్యం

### - విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### - విద్యార్థులతో భోజనం చేసిన ప్రభుత్వ విప్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కా స్మోటిక్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న గత ప్రభుత్వాలు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని, 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెల కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో కామన్ డైట్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తేవడం జరిగిందని, గుణత్మకమైన విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, కామన్మెనూ ప్రకారం నాణ్యమైన ఆహరం అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా, 8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా, 8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275కు పెంచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.





# బిఆర్ఎస్ నాయకులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను పరిశీలన

### - సిపిఐ పార్టీ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**



మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు బృందంతో కలిసి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాంకేతిక మంత్రిగా ఉన్న కేటీఆర్ తన సాంకేతిక పరిజ్ఞానం అంతా సిరిసిల్ల పైన చూపారని, వేల ఎకరాలను వారి పార్టీ నాయకులకు, అనుచరులకు, కార్యకర్తలకు పట్టాలు చేసి పంచారని, దున్నే వాడిదే భూమి, వెట్టిచాకిరి విముక్తి అనే నినాదాలతో సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని, దొరల భూముల్లో జెండాలు పాతి పేదలకు సిపిఐ పార్టీ పంచిందన్నారు. ప్రభుత్వాలు మారిన ఆర్వోఆర్ చట్టాలు వచ్చిన, ఎన్ని చట్టాలు వచ్చినా పేదోడికి న్యాయం జరగడం లేదన్నారు. చట్టాలన్నీ ఉన్నోడికి చుట్టాలుగా మారాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసీఆర్ భూ పోరాటం చేసిన వారిని పిలిపించి భూ సమస్యలపై సలహాలను అడిగారన్నారు. 90 ఏళ్ల క్రితం నైజాం కాలంలో సర్వే చేశారని మళ్ళీ ఎప్పుడు భూమి సర్వే కాలేదని దానిని ఇప్పుడు మళ్లీ సర్వే నెంబర్ల ప్రకారం సమగ్ర సర్వే చేపట్టాలని సూచించానన్నారు. ధరణికి కూడా వైరస్ అవుతుందని అప్పుడే సూచించానన్నారు. కెసిఆర్ రాజ్యంలో అంతా మాయ జరిగిందని తూతూ మంత్రంలాగే అయిపోయిందని అన్నారు. కేటీఆర్ తన అనుచరులకు వందల ఎకరాలను పట్టాలుగా చేసి పాసుబుక్కులను అందించి రైతుబంధు అందిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని వేల ఎకరాలను అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. అప్పటి గ్రామ వీఆర్వో శ్యామల, ఆర్ఐ సంతోష్, ఆర్డీవో శ్రీనివాస్లు లక్షల రూపాయలు దండుకొని ప్రభుత్వ భూములను పట్టాలు చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించినా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, రెండు మూడు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వారి యొక్క సమస్యలను తెలియజేస్తామని, తప్పకుండా వారికి న్యాయం జరిగేలా చూస్తామని, బాధితులకు ఎప్పుడు సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా నాయకులు పంతం రవి, మండల సిపిఐ పార్టీ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నర్మాల గురుకులంలో ఫిజికల్ సైన్స్ భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఖాళీగా ఉన్న పీజీటీ ఫిజికల్ సైన్స్ పోస్ట్ భర్తీ చేయుట కొరకు ఎమ్మెస్సీ ఫిజికల్ సైన్స్ బిఈడి ఆసక్తి గల మహిళ అభ్యర్థులు పాఠశాలలో సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు సెల్. 9704550183 సృజన ప్రిన్సిపాల్ను సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కేటీఆర్కు చెల్మెడ శుభాకాంక్షలు

**సూర్య వేములవాడ**



సిరిసిల్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ను శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్కు చల్మెడ పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు నిమ్మచెట్టు విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**



వేములవాడ భీమేశ్వరాలయంలో లోక కళ్యాణార్థం పుష్య శుద్ధ షష్టి ఆదివారం (పుష్యార్కం) పర్వదినం రోజున వేములవాడ నగర బ్రాహ్మణ కుటుంబాల ఆధ్వర్యంలో అశ్వత్థ నారాయణ సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారికి లోక కళ్యాణార్థం సహస్ర మన్యుసూక్త అభిషేకము, హవనము నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందేశం శ్రీ భీమేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

## రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలి

### - బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్

**సూర్య గంభీరావుపేట**



రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇండ్లు లేని పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని పాత బకాయిలను విడుదల చేయాలని నిర్మాణం కొరకు స్థలం లేని పేదలకు ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి ఇండ్లు మంజూరి డిమాండ్ చేశారు.

## దివ్యాంగురాలికి అండగా నిలిచిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగురాలు పట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి అండగా నిలిచాడని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గొట్టే సుమలత పుట్టుకతోనే వికలాంగురాలు, ఉన్నతమైన చదువు చదివిన కూడా ఉపాధి లేక తనకి వచ్చే పింఛను డబ్బులతో వృద్ధులు అయిన తన తల్లిదండ్రులను చూసుకుంటూ ఇంట్లోనే ఉంటుంది. ఇటీవల సుమలత కెకె మహేందర్ రెడ్డికి తన దీన పరిస్థితిని తెలుపగా వెంటనే స్పందించిన కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కి విషయం తెలుపగా సిస్టం ఆపరేటర్గా ఉద్యోగం కల్పించాడు. తనకు అండగా ఉండి ఉద్యోగ భరోసా కల్పించినందుకు సుమలత కెకె మహేందర్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకి, విషయాన్ని కెకె మహేందర్ రెడ్డి కి తెలిపిన ఏళ్ల బాల్ రెడ్డికి, గజ్జెల రాజు, గుండెల్లి శ్రీనివాస్, ఉచ్చిడి బాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మట్టి నమూనాలతో రైతులకు ప్రయోజనాలు

### - మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్

**సూర్య వేములవాడ**




వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనయపల్లిలో మట్టి నమూనాల పైన అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా మట్టి నమూనాను తీసే విధానం, దాని యొక్క ఉపయోగాలు తెలుపారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ మట్టి నమూనాల పరీక్ష ఫలితాల ద్వారా భూమి యొక్క సారం పదార్థాలు అందులోని కర్బన పదార్థం ఎన్ని ఎరువులు వాడాలి అనే అంశాలు మనకు తెలుస్తాయని వివరించారు. ఇదే విధంగా వేములవాడ మండలంలోని గ్రామాల్లో మట్టి నమూనాలను ఏ ఈ ఓల ద్వారా సేకరించడం జరిగిందాన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ఏఈఓ రాజు, రైతులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

# జగిత్యాల

ఆదివారం 5 జనవరి 2025 **4**

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య, జగిత్యాల**

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ,వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.తమ సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ 2025 జిల్లా డైరీలను, జగిత్యాల డివిజన్ యూనిట్ రూపొందించిన క్యాలెండర్లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని,మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి జీ.పి.ఎఫ్. గ్రాట్యుటీ, కమ్యూటేషన్,లీవ్ సాలరీ,తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలను సత్వరం పరిష్కరించడానికి సాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, నాయకులు ఎం.డి ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, యాకూబ్ హుస్సేన్, సత్యనారాయణ, ఎం.డి.జాఫర్, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాలలో రహదారుల అభివృద్ధికి కృషి

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో అన్ని వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణం లోని 32వ వార్డు లో 20 లక్షల నిధులతో, 33వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం గండి మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి,వార్డు లో సందర్శించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఒక్కో వార్డులో 1 కోటి నిధులతో అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. కొత్తవాడ పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌కు నిధులు మంజూరు అయ్యాయి. జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల 5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా కండ్లపల్లి చెరువు కలుషితం కాకుండా 2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.అమృత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి త్రాగు నీరు సౌకర్యం, హనుమాన్ వాడ,పోచమ్మ వాడకు 10 లక్షల లీటర్ల నీటి ట్యాంక్ మంజూరు అయింది, కొంత స్థల సమస్య వల్ల ఆలస్యం అయింది. అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం.ఇళ్లులేని స్థలం ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. జగిత్యాల పట్టణం లో 100 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది అని, సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ కోరే గంగమల్లు, దయాల శంకర్,బాలే శంకర్, గంగం వేణు, కచ్చు లత,పుల్ల మల్లయ్య, కౌన్సిలర్లు, వార్డు నాయకులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగ అభివృద్ధికి కృషి చేస్తా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి ఎన్ రావు**

**సూర్య-కోరుట్ల**



విద్య, వైద్య రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఐ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించినట్లయితే విద్య, వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.అలాగే గ్రామీణ, పట్టణాల మధ్య అభివృద్ధి,అసమానత, జీవన ప్రమాణ వ్యత్యాసాలు, వివిధ రంగాల్లో అవసరమైన ఆర్థిక పెట్టుబడి, విద్యా విధానంలో శిక్షణ నైపుణ్యం కల్పించి ఉద్యోగాల సృష్టి కోసం చదువుకున్న యువతకు అండగా ఉంటానన్నారు. యువత కోసం సాంకేతిక నైపుణ్య శిక్షణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతరం చేయడంతో పాటు గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహంతో పాటు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో యువతను ప్రోత్సహిస్తానన్నారు. గ్రామీణ హార్దిక వ్యవస్థను అభివృద్ధి పరిచి నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. యువత కోసం ప్రభుత్వ రంగంలో రెండు లక్షల ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో నాలుగు లక్షల మంది నిరుద్యోగుల కోసం ఉపాధి కల్పించి నిరుద్యోగ వ్యవస్థను నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో పట్టణంలోని సీనియర్ వైద్యులు డాక్టర్ అల్లే మహదేవ్, డాక్టర్ అనుప్ రావు, డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కథలాపూర్ మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య తదితరులు ఉన్నారు.

# ఫిజికల్ డైరెక్టర్‌ను అభినందించిన డిఈవో

**సూర్య, జగిత్యాల**



ఈనెల 13 నుండి 19 వరకు కో-కో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరగనున్న ప్రపంచవ్యాప్తంగా 24 దేశాలు పాల్గొనే కో-కో వరల్డ్ కప్ 2024 -2025 కు ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ గా గవర్నమెంట్ హై స్కూల్ సారంగాపూర్‌లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అనంతుల రవి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రవిని జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సతీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని సాయిరామ దేవాలయంలో శనివారం దేవాలయము లో గల హుండీలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎం రాజమంగిలి,పుర ప్రముఖుల పర్యవేక్షణలో విప్పి లెక్కించగ అక్షరాల రెండు లక్షల అరవై తొమ్మిదివేల తొంబై తొమ్మిది రూపాయలు నగదు రూపంలో రాగా మిశ్రమ బంగారం, వెండి కంసాలి లేనందున తిరిగి ఉండిలోనే వేసినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో భక్తులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వినూత్నంగా వరి నారుతో సీఎం పేరు ప్రదర్శన

**సూర్య, పెగడపల్లి**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారుతో ప్రద ర్శించి సీఎం పై ఉన్న అభిమా నాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మహిళ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి చాటుకున్నారు. మండలంలోని బతికేపల్లి గ్రామానికి చెందిన శోభారాణి ప్రతి సారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా వరి నారుతో రాస్తూ కాంగ్రెస్ పార్టీలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో ప్రదర్శించారు. ఈసారి నాట్లు వేసే సమయంలో ప్రతి ఏడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి అని చాటి చెప్పే ప్రయత్నం చేశారు.

# పలువురికి బియ్యం పంపిణీ చేయడం ఆనందంగా ఉంది

**- వేములవాడ ఎన్ఎస్‌యూఐ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్**

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపేట గ్రామంలో శనివారం పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను ఎన్ ఎస్ యూ ఐ వేములవాడ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకొని పలు కుటుంబాల పేదలకు 25 కిలోల బియ్యం నిత్యావసర వస్తువులను అందించడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా సంతోష్‌కు గ్రామ యువకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# ముదురుతున్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు వివాదం...?

**సూర్య, బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలు దళిత సంఘాల నాయకులు ఉపక్రమించగా కొన్ని కుల సంఘాలు అడ్డుకున్నట్లు తెలిసింది. దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిందే అని పట్టు పట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులకు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటున్న కుల సంఘాల నాయకులపై ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న పురాతన ప్రభుత్వ పాఠశాలను తొలగించారు. ఆ స్థలంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దళిత సంఘాల నాయకులు ప్రతిపాధించగా పలు కుల సంఘాలు అడ్డుకోవడంతో వివాదం తారాస్థాయికి చేరినట్టు ప్రచారం జరుగుతుంది.

# ప్రతిభా పోటీలో సత్తా చాటిన మృణాలిత

**సూర్య, పెగడపల్లి**



జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో శనివారం తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీల్లో పెగడపల్లి ఆదర్శ పాఠశాల చెందిన విద్యార్థిని మాసూరి మృణాలిత మండల స్థాయి మొదట బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భ ంగా మండల స్థాయి మొదటి బహుమతి సాధించిన మృణాలిత కి డి సి ఈ బి కార్యదర్శి మురళి మనోహర చారి, డాక్టర్ ఎస్.అభిషేక్ రాజగోపాల్ రావులు మెమెంటో, సర్టిఫికేట్ ప్రధానం చేశారు. మృణాలిత ను ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, సోషల్ ఉపాధ్యాయురాలు సంధ్యా రాణి ప్రత్యేకంగా అభినందించారు.

# స్పెషల్ పార్టీ సిబ్బందికి టాక్టికల్ శిక్షణ

**- పోలీసులకు శారీరక, మానసిక దృఢత్వం అవసరం**
**- కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే అధికారులతో సమీక్ష సమావేశం**
**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం స్పెషల్ పార్టీ సిబ్బందికి గ్రేహౌండ్స్ తరహా శిక్షణ కోసం ఏర్పాటు చేసిన టాక్టికల్ శిక్షణ కార్యక్రమానికి ఇక్కడ పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ముందుగా ఆర్ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మహిళ కమాండోస్ పూల బొకే అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గ్రేహౌండ్స్ సిబ్బంది వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, నక్సలైట్ల ఏరివేతకు ఇచ్చే శిక్షణ తరహాలో రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్, స్క్వాడ్ డ్రిల్, అర్మ్స్ డ్రిల్, ఆయుధ వినియోగం, కోల్నా, జోల్ నా, పార్ట్స్ నేమ్స్, పార్ట్స్ పనితీరు, అడవుల్లో పోరాటంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫీల్డ్ క్రాఫ్ట్, మ్యాప్ ఇంట్రడక్షన్, స్కేల్, మ్యాప్ రిఫరెన్స్, నావిగేషన్, కమ్యూనికేషన్, టూల్స్, టాక్టికల్ మూవ్మెంట్, కూంబింగ్, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, అడవుల్లో సంచరిస్తూ మావోల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు.




అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం కోణంలో శిక్షణ ఇచ్చే విషయమై ఇందుకు ప్రత్యేక శిక్షణ, మెళకువలతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసు కొని తెలియని విషయాలను శిక్షణ ఇచ్చే వారి వద్ద నుండి శ్రద్ద అడిగి తెలుసుకోవాలని సూచించారు. పోలీసులకు శారీరక, మానసిక దృఢత్వం అవసరమని, శారీరకంగా మానసికంగా దృఢ్వంగా ఉన్నప్పుడే సమర్ధవంతంగా పోలీసు సేవలు ప్రజలకు అందించవచ్చుననే వాస్తవ విషయాన్ని ప్రతి పోలీసు తెలుసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొ న్నారు. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ప్రత్యేకంగా సమావేశమై నింది తులకు శిక్ష పడేలా చూడాలని, కన్విక్షన్ రేట్ పెంచాలి సూచించారు. కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో (కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్)లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టులో డిస్పోజలైన కేసులను నిర్దోషి, చర్య రద్దు, అడ్మిషన్, రాజీ లోక్ అదాలత్, నేరారోపణ వివరాలు, డిశ్చార్జ్, ఖుషీడ్, ఉపసంహారణలు సిఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) లింకునందు తప్పకుండ అప్లోడ్ చేయాలని సూచించారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకంపై ఉద్యమానికి సిద్ధంకండి

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సొంతింటి పథకం పై ఉద్యమానికి సిద్ధం కావాలని ఎస్ సిఈయూ(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. అడ్రియాల గని పై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథిగా ఎస్ సిఈయూ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సొంతింటి పథకం,పెర్క్స్ మీద ఐటి మినహాయింపు, మారు పేర్ల మార్పిడి, ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.33,000/- కోట్ల బకాయిలు వంటి ప్రధాన సమస్యలను మేనిఫెస్టో లో పెట్టుకుని గెలిచిన గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు స్ట్రక్చర్



మీటింగ్ ల లో ఆ ఊసే ఎత్తకుండా కార్మికులను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై పరిష్కారానికై సిఐటియు యూనియన్ ఎల్లవేళలా పోరాటాలు చేస్తుందని, అందులో భాగంగానే ఈ నెల రెండో తేదీన సింగరేణి వ్యాప్తంగా వేలాది మంది కార్మికుల నుండి సేకరించిన సంతకాలతో కూడిన వినతి పత్రాలని సిఅండ్ఎండి ఎన్. బలరాంతో పాటు, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అందించి ఈ సమస్యల యొక్క తీవ్రతను తెలియజేయడం జరిగిందని తెలిపారు. అలాగే షిఫ్ట్ సమయాల మార్పు మీద కూడా యాజమాన్యానికి యూనియన్ తరపున తమ వ్యతిరేకతను తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు అహ్మద్ పాషా, ప్రభాకర్, వేణుగోపాల్, సదానందం, క్యాతం రాజేష్, రంజిత్, విజేందర్ రెడ్డి, కృష్ణ, తిరుపతి, రాజు, రాజేందర్, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు ఇవే

**సూర్య, సెంటినరీ కాలనీ**




పెద్దపల్లి జిల్లాలో 11 నూతన గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మంథని మండలం నాగపల్లి గ్రామ పంచాయతీలోని స్వర్ణపల్లి, ఎగ్లాస్ పూర్ పరిధిలోని శాస్త్రులపల్లి, మంథని ముత్తారం మండలంలోని ముత్తారం పరిధి కాసర్ల గడ్డ, లక్కారం పరిధిలోని సర్వారం, ముత్తారం పరిధిలోని రంగయ్య పల్లె, రామగిరి మండలంలోని పన్నూరు పరిధిలోని వకీల్ పల్లి ప్లాట్లు, సుందిళ్ళ పరిధిలోని గడ్డంపల్లి, కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి పరిధిలోని ములకలపల్లి, కమాన్ పూర్ పరిధిలో కిష్టం పల్లి, శ్రీరాంపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో ఉషాన్నపల్లి, అంతర్గాం మండలంలో బ్రాహ్మణపల్లి లోని లంబడి తండాను నూతన గ్రామ పంచాయతీలుగా చేయాలని ప్రతిపాదనలు పంపించారు. అదే విధంగా మంథని మండలంలోని గుంజపడుగు ను, సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లిని, రామగుండం మండలం నుండి జనగాం, పెద్దపల్లి మండలం నుండి రాఘవాపూర్ నూతన మండలాలుగా చేరిన ప్రతిపాదనలు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పోయినట్లు తెలిసింది.

## నూతన ఒప్పందం ప్రకారం కూలి రేట్లను అమలు చేయాలి

**సూర్య మంథని**



సివిల్ సప్లై హమాలీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంథనిలోని సివిల్ సప్లై గోదాం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కూలి రేట్ల అమలు కోసం హమాలీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ,సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతి అంశంలో కూలి రేట్లను పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒప్పందాన్ని కుదుర్చుకుందని, ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలె సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని, ఇట్టి విషయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని హమాలీ కార్మిక సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రవి, శంకర్, తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా నిర్వహించండి

**- అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి**
**- జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

**సూర్య-గోదావరిఖని**



సూపర్ వైజరీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా పర్యవేక్షించి పారిశుధ్య నిర్వహణలో పకడ్బందీగా జరిగిన చూడాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ ఆదేశించారు. ఈ మేరకు శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ , అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు రాండమ్ చెక్ చేశారు. రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ ఎస్ఇ శివానంద్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు...

**సూర్య-పెద్దపెల్లి రూరల్**



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు యాదవ సంఘం మరియు రియల్ ఎస్టేట్స్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెగడ రమేష్ యాదవ్ కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ కోసం స్థల పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు కోసం డి ఆర్ డి ఓ కాళిందిని శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు నిర్వహిన లో 48 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనువైన స్థలం కోసం రాఘవపూర్‌లో పరిశీలించినట్లు ఆమె తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డ్, నర్సరీని పరిశీలించారు. ఆమె వెంట ఎస్ బి ఎం రాఘవులు,ఏపీవో రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రవి ఉన్నారు.



## నేటి సమాజంలో పుస్తకం గ్రంథాలయ పాత్ర

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



గ్రంథాలయం వారోత్సవాలు భాగం గా 8వ కాలనిలోని స్పందన మోడల్ స్కూల్లో EVS NGOS ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో వ్యసా రచన పోటీలు "నేటి సమాజంలో పుస్తకం, గ్రంథాలయ పాత్ర " అను అంశంపై నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు, పుస్తకలు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బుక్స్ కల్చర్ పోయిలుక్ వచ్చింది అని ఈ సందర్భంగా తెలిపాడు. అలాగే విద్య యొక్క గొప్పతనం పుస్తకం లో నిక్షిప్తం అయి వుంది అని, నేటి ఆధునిక సమాజంలో తల్లి దండ్రుల పుస్తకం కొని పిల్లలకి అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమాలో కోండగటు మాజీ డైరక్టర్ జె. దమోదర్ రావు, దేవులపల్లి చక్రపాణి, మాలపల్లి సాగర్, మోత్కుకురీ అవినష్, పిన్నిపాల్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ తగ్గించినందుకు

# మీ బాపు కేసీఆర్ మీద పోరాటం చెయ్ కవిత

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నాడు అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచిం చారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్‌ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకు తున్నదని



ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారం లో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడం తో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ANC విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**



తీగలగుట్టపల్లిలోని అమ్మగుడి ఎస్వీజేసీ బాలుర కళాశాలలో యోగా గంగోత్రి తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు నిర్వహించినట్లు పోటీల నిర్వాహకుడు యోగా గంగోత్రి జనరల్ సెక్రటరీ కె.ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఫార్వర్డ్ బెండింగ్ బ్యాక్, బెండింగ్ బ్యాలెన్స్, చాంపియన్ ఆఫ్ చాంపియన్ అంశాలపై నిర్వ హించిన పోటిల్లో A.N.C పాటశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కన బర్చారు. ఎస్వీజేసీ ద్రోణాచార్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఎస్వీజేసీ చైర్మన్ గంగోత్రి గౌరవ అధ్యక్షుడు మహిపాల్రెడ్డి, అధ్యక్షుడు రాజలింగం, కళాశాల డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన ANC విద్యార్థులకు వెండి,బంగారు,కాంస్యపతకాలు, సర్టిఫికెట్లు అందజేశామని అన్నారు.

## జువ్వాడి చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల చొరవతో మంజూరైన ఎస్డిఎఫ్ నిధులతో శనివారం ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంచినీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా గత జాతర మహోత్సవంలో నీటి సమస్య వుందని జువ్వాడి దృష్టికి తీసుకెళ్లగా బోరు ఎర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల నిధులు కల్పించి బోరు ఎర్పాటు చేయడం పై హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు నూతన టెక్నాలజీ వైపు మొగ్గు చూపాలి

### - జిల్లా వ్యవసాయాధికారి రాం చందర్

**సూర్య - కథలాపూర్**

నానో యూరియా డి ఎ పి వాడే విధానం పై రైతులు నూతన టెక్నాలజీ వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయాధికారి రాం చందర్ అన్నారు.



మండలంలోని భూషణ్ రావు పేట గ్రామ పి ఎ సి ఎస్ లో రైతులకు నానో యూరియా, డి ఎ పి వాడే విధానం పై అవగాహన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యూరియా గుళికలు రూపంలో డి ఎ పి గుళికల రూపంలో చల్లడం ఇబ్బందిగా ఉండడమే కాకుండా ధర కూడా ఎక్కువగా ఉంటుందని, నానో యూరియా, డి ఎ పి బస్తా ధర కన్న తక్కువగా ఉంటుందని అన్నారు.ఆ అనంతరం మండల వ్యవసాయాధికారి యోగిత మాట్లాడుతూ నానో యూరియా వాడకం పై రైతులకు పలు సూచనలు చేశారు. నానో యూరియా గంబీర్ పూర్, సిరికొండ పిఎసిఎస్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎ ఇ వో లు సంధ్య రాణి,సుష్మ శ్రీ తమ పరిధిలోని పి ఎ సి ఎస్ లో రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎ ఇ వో లు శేఖర్, మౌనిక, రెట్కుతులు ఉన్నారు.

## కర్మానుసారమే జీవిత ఘటనలు

### - బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

**సూర్య-కోరుట్ల**




ఎంతటి వారికైనా కర్మను తప్పించుకునే అవకాశం లేదని, కర్మానుసారమే మన జీవితంలో ఘటనలు చోటు చేసుకుంటాయని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. సకల చరాచర సృష్టి కారకుడు బ్రహ్మ, లయ కారకుడు మహేశ్వరుడని, మధ్యలో మనం చేసిన కర్మానుసారమే అన్ని ఘటనలు జరుగుతాయన్నారు. సాంకేతికత ఎంత పెరిగినా, ప్రాచీన ఋషులు అందించిన విజ్ఞానమే అదంతా అన్నారు. వైద్య రంగంలో శస్త్ర చికిత్స పూర్వం మన మునులు మనకందించిన వరమన్నారు. ప్రాచీన కాలంలో ఋషులు చూపిన మార్గమే ప్రస్తుత ఆధునిక సాంకేతిక మార్గమని పలు విశేషాలను మహేశ్వరశర్మ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్బీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM) CFL కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించడానికి ముఖ్యమైన సందేశాలను అందించారు. బ్యాంకింగ్ సేవలు సదుపాయాలను సక్రమంగా ఉపయోగించుకోవడం, డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్షియల్ లిటరసీ, మరియు బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు ఆర్బీఐ యొక్క సేవల గురించి అవగాహన పెరగడంతో పాటు,ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సూచనలు చేయబడినవి.

## బీసీల సమస్యలను పరిష్కరించాలి

### - బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిసి రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చాలామంది బిసి కార్పొరేషన్ రుణాల కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే బీసీలను వ్యాపార రంగాలలో ముందుకు తీసుకు వెళ్లేందుకు బీసీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. బీసీలకు స్థానిక సంస్థలలో అధిక శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జన్మదినం సందర్భంగా కూలీలకు సన్మానం, విద్యార్థులకు సామగ్రి పంపిణీ

**సూర్య,రాయికల్**



కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని వీరాపూర్ పాఠశాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుభకార్య భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ప్యాడ్స్ అందజేశారు.అనంతరం ఎన్నో ఏళ్లుగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికులను,గ్రామపంచాయతీ కార్మికులను,ఉపాధి హామీ కార్మికులను సన్మానించారు.అలాగే రాయికల్ పట్టణానికి చెందిన జిల్లాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్ మహబూబ్,వార్డ్ మెంబర్లు మహిపాల్, నరేష్, నాయకులు జవ్వాజి నవీన్, దుంపల నర్సిరెడ్డి, ఇస్మాయిల్,షర్ఫుద్దీన్,ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## సంఘ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం రామాజీ పేట వెలమ సంక్షేమ మండలి సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి రామాజీపేట గ్రామంలో వెలమ సంక్షేమ సంఘం స్వంత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు,రామాజీపేట సంఘం అధ్యక్షులు దుగ్యాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జకిలేటి హరీష్ రావు,ఉపాధ్యక్షులు ఏనుగు వినోద్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు,ఉప కార్యదర్శి అన్నమనేని శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,లక్ష్మణరావు,అజయ్ రావు,రాజశేఖర్ రావు,కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం హుజరాబాద్ మునిసిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని, ఎచ్ ఎం ఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం 48 గంటల దీక్షను చేపట్టినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా పలువురు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో కార్మిక సంఘ నాయకులు అజ్జు సరోజన రాములు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్స్ బ్యాంక్‌గా అప్పార్ కార్డు ఉపయోగం

### - జిల్లా ప్లానింగ్ కోఆర్డినేట్ శ్రీనివాస్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఆధ్వర్యంలో అప్పార్ కార్డు జనరేషన్ పైన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యొక్క విద్యార్థి అర్హతల సర్టిఫికెట్లు అన్నీ కూడా ఒక బ్యాంక్ లాగా దీనిలో దాచుకోవచ్చని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సర్టిఫికెట్లు పోగొట్టుకున్న సందర్భంలో ఆటోమేటిగ్గా ఈ పోర్టల్ నుంచి ఒరిజినల్స్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. దీనిని చాలా ముఖ్యంగా భావించి అందరూ విద్యార్థులకు అప్పార్ కార్డు జనరేషన్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.తర్వాత అప్పార్ ఏ విధంగా జనరేట్ చేసుకోవాలో ఏ ఎస్ ఓ మహేందర్ తెలియజేశారు. ఈ సమావేశంలో మండలలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక చరిత్ర కలిగిన ఎలగందుల గ్రామం మండలం చేయాలి

## - బిజెపి నాయకులు బైరెడ్డి వంశీ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చారిత్రాత్మక చరిత్ర కలిగిన ఎలగందుల గ్రామం మండలం చేయాలని బిజెపి నాయకులు బైరెడ్డి వంశీ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ ఎలగందుల గ్రామం చారిత్రాత్మకమైన గ్రామం ఇది 1905 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంగా ఉండెను.అయితే నిజం పరిపాలనలో తర్వాత ఎలగందులను తొలగించి కరీంనగర్ జిల్లాగా మార్చడం జరిగింది.ప్రస్తుతం ఎలగందుల గ్రామం కొత్తపెల్లి మండలంలో ఉన్నది కొత్తపెల్లి గ్రామం ను గతంలో మున్సిపాలిటీగా మార్చినారు.ఇట్టి కొత్తపల్లి మున్సిపాలిటీ ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయినది ఎలగందుల గ్రామం కరీంనగర్ జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్నది అంతేకాకుండా మండల కేంద్రానికి అవసరమైన ప్రభుత్వ భవనాలకు అనువైన ప్రభుత్వ భూమి కూడా చాలా ఉన్నది ప్రస్తుతం ఎలగందుల గ్రామంలో కొత్తపెల్లి మండలంకు సంబంధించిన మోడల్ స్కూల్, 4 మండలాలకు సంబంధించిన వాటర్ ఫిల్టర్ బెడ్ రెవెన్యూ ఆఫీస్ ఆరోగ్య శాఖ ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కరీంనగర్ జిల్లాలోని పేరుగాంచిన జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ మొదలగునవి ఉన్నాయి. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఏకైక పోలీస్ ఫైరింగ్ ట్రైనింగ్ సెంటర్ 4 హామ్లెట్ గ్రామాలతో ఎలగందల్ గ్రామ పంచాయితి ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన గ్రామము ఇక్కడ ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు పురాతన బావులు ఇక్కడ జనాభా కూడా ఎక్కువగానే ఉన్నది. అంతేకాకుండా ప్రస్తుతం కరీంనగర్ నుండి సిరిసిల్లకు గతంలో ఉన్న పాత రోడ్డు నిర్మాణం కూడా ఆ నిర్మాణం పనులు పూర్తి కావచ్చుచున్నవి ఇటు రోడ్డు ద్వారా బావుపేట,నాగులమల్యాల, కాజీపూర్, బద్దిపల్లి గ్రామాలకు రవాణా సౌకర్యం




కొరకు కేంద్ర బిందువుగా, జిల్లా కేంద్రం కరీం నగర్ పోవుటకు సులభంగా, దగ్గరగా ఉన్నది. ఈ యొక్క ఎలగందుల గ్రామంలో ఉన్న కోట (ఖిల్లా) గతంలో రాజులు పరిపాలించిన అప్పటి జిల్లా ప్రస్తుతం ఉత్తర తెలంగాణలోనే ఎలగం దల్ చారిత్రాత్మకమైన ప్రదేశం మహిమ కలిగిన రాతి కట్టడంతో నిర్మించిన పురాతన దేవాల యాలు రాతి కట్టడాలతో కఠిన మెట్ల బావులతో పర్యటక కేంద్రంగా విలసిల్లుతున్నది ఎంతోమంది మేధావులు కవులు కళాకారులు కలిగిన గ్రామ ము ఎలగందల్‌పైన తెలిపిన అన్ని హంగులు వనరులు ఉన్న ఏకైక గ్రామము ఎలగందలు కావున మండలంలో ఉన్న అన్ని గ్రామాలు, గ్రామాలలో ప్రజల కోరిక మెరుగు, పరిపాలన సౌలభ్యం కొరకు ఎలగందుల గ్రామమును మండల కేంద్రంగా ఏర్పాటు చేయగలరని కోరారు.

# జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పరీక్ష స్థానిక భగత్ నగర్‌లోని ట్రినిటీ జూనియర్ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీ అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరీక్షల కొరకు కాకుండా సామాజిక స్పృహ సామాజిక విలువలు పెంపొందించే విధంగా తన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కరీంనగర్ జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు తిరుపతి గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో జిల్లా ప్రతిభను ప్రదర్శించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కుమారస్వామి గారు మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీ పుల్లూరి రవీందర్, సోషల్ ఫోరం




కార్యవర్గ సభ్యులైన అవధూత శ్రీనివాస్, దివాకర్, ముల్కల కుమార్, ఫాతిమా ముంతాజ్, పవన్ కుమార్, కిరణ్ కుమార్, శివకుమార్, సంపత్, తిరుపతి రెడ్డి, ప్రతాపరెడ్డి ట్రినిటీ కళాశాల యజమాన్యం రమణారెడ్డి పవన్ తిరుపతిరెడ్డి గార్లు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం అతిథులు విజేతలందరికీ బహుమతులు, ప్రశంస పత్రాలు అందించారు.జడ్.పి.హెచ్.ఎస్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో హర్షవర్ధన్, వర్షిత జడ్పీహెచ్‌ఎస్ చెల్పూర్ ప్రథమ ద్వితీయ స్థానం, మానస జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి తృతీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ తెలుగు మీడియం విభాగంలో వైష్ణవి జడ్పీహెచ్‌ఎస్ పోలంపల్లి, చందన జడ్.పి.హెచ్.ఎస్ ఆరేపల్లి, నీరజ్ జెడ్ పి హెచ్ ఎస్ వీణవంక, సంధ్య జడ్పీహెచ్‌ఎస్ నుస్తులాపూర్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. టీజీఎంఎస్, కేజీబీవీ, రెసిడెన్షియల్ విభాగంలో రిషిక టీజీఎంఎస్ మానకొండూర్, నాగలక్ష్మి టీ జి ఎం ఎస్ గంగాధర, చరిత టీజీఎమ్ఎస్ ఎలగందల్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. విజేత అయినటువంటి విద్యార్థులు ఈనెల 21న జరిగే రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారు.



## జెండా గద్దెకు కార్పొరేటర్ పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాన్ని తొలగించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణం 41వ డివిజన్ కోర్టు నుండి ఆదర్శనగర్ వెళ్లే రహదారిలో స్థానిక ప్రజల జెండా గద్దె వద్ద స్మార్ట్ సిటీలో భాగంగా రోప్ హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తే, జెండా గద్దెకు, ప్రభుత్వ సొమ్ముతో ఏర్పాటైన హైమాస్ లైట్ల వద్ద అక్రమంగా కార్పొరేటర్ వేణు తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దీన్ని వెంటనే తొలగించాలని కోరుతూ బిజెపి నాయకులు బండారి ఆంజనేయులు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. డివిజన్లోని హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో ఇటీవల హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారని, లోగోడ ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలు, కాలనీవాసులు జాతీయ జెండాను ప్రతి ఏటా ఎగరవేస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేణు ఏళ్ల తరబడిగా ఉన్న జెండా గద్దెను తొలగించి, తన వ్యక్తిగత ఇమేజ్ కోసం హై మాస్ లైట్ వద్ద కొత్త గద్దె నిర్మాణం చేపట్టారని తెలిపారు. స్థానికప్రజల జెండా గద్దె, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన హైమాస్ లైట్ గద్దెకు కార్పొరేటర్ వేణు ఒక్కరే తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఈ విషయంపై స్థానిక ప్రజలు ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని లోగోడకరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కి, తదనంతరం జిల్లా కలెక్టర్‌కి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకుడు

**సూర్య కరీంనగర్ టౌన్**



చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలె 194 వా జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పట్టణ ఒడ్డెర కాలనీ ఉన్నటువంటి ప్రభుత్వ బడిలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు.

## పార్కును సందర్శించిన విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిది**



కరీంనగర్ పట్టణంలోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలకు చెందిన నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు నగరంలోని జింకల పార్కును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నీలిమ, కల్యాణీ,పావని, హేమలత పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో మంత్రుల యొక్క కార్యాలయ చాంబర్లలో తెలంగాణ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని, రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము, శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కరీంనగర్ జిల్లా ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలన్నీ తీర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న ఉద్యోగుల క్షేమమే మాకు ముఖ్యమని ఆ విధంగా కార్యాచరణ రూపొందించి తగు విధమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రులు తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఉద్యోగులందరికి హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య గంగాధర**

గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వేముల బాలమల్లు (43) అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారంగా మృతుడు గత కొంతకాలంగా అప్పుల బాధతో బాధపడుతూ తీసుకున్న అప్పు చెల్లించలేక నిన్న ఇంటిదగ్గర పురుగుల మందు తీసుకొని తాగగా చికిత్స కొరకు వరంగల్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య వేమల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## 10 విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్తులకు నలుమాచు అంగయ్య స్మారక మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఇందులో 1ఫస్ట్ ప్లేస్లో వచ్చిన జి. నవీన రూ.1000 నగదు బహుమతి, 2అండ్ ప్లేస్ వచ్చిన మనీష రూ.600 నగదు బహుమతి, 3ర్డ్ ప్లేస్ వచ్చిన ఈ. మనోజ్ కుమార్ రూ.600, 4త్ ప్లేస్ వచ్చిన ఒ. పల్లవి రూ.500/- నగదు బహుమతి అందజేసారు.అలాగే 100% అటెండన్స్ ఉన్న పిల్లలకు కొటేషన్స్ (సూక్తులు) పుస్తకాలు,మిగతా విద్యార్థులకు మాథ్స్ ఫార్ములా బుక్స్ అందజేసారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు ఎన్. హరిప్రసాద్, డిహెచ్‌ఎం, ఎన్. సుదర్శనం, జిహెచ్‌ఎంలు హాజరై 10వ తరగతిలో 10జి పి ఏ వచ్చేటట్టుగా పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్‌మ్ డి. గంగేశం, ఇతర ఉపాద్యములతొ పాటు ట్రస్ట్ నిర్వాహకులు ఎన్. రాజేశం, కే.రామ్ మోహన్, బి. గణేష్, టీ. వెంకన్న, ఏ. వేణుగోపాల్ పాల్గోన్నారు.

## వైభవోపేతంగా గోదాదేవి అమ్మవారికి సారే సమర్పణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లిలో గల రామాలయంలో గత 20 రోజులుగా జరుగుతున్న ధనుర్మాసంలో భాగంగా ఈరోజు రామాలయం లో భక్తులు భారీగా గోదాదేవి అమ్మవారికి సారే సమర్పించే కార్యక్రమం జరిగింది. సుమారుగా 100 మంది భక్తులు గోదాదేవికి సారే సమర్పించడం జరిగింది.దీనిలో భాగంగా సరే సమర్పణ లో అమ్మ వారికి వివిధ రకాల పూలు పండ్లు అమ్మ వారికి చీర గాజులు సమర్పించి గోదాదేవికి సారే సమర్పించడం జరిగింది. ముందుగా 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు తమ సారే ను గోదాదేవికి సమర్పించడం జరిగింది.కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు మాట్లాడుతూ ఈరోజు గోదా దేవికి సరే సంపరించడం జరిగింది.అట్లాగే ఈ నెల 10 తేదిన వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం ఉంటుంది అని అలాగే 12 తేది నా చాలా ఘనంగా గొదా రంగాణాధుల కళ్యాణం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవిరావు, రామాలయ కోశాధికారి పద్మ వెంకటేశం, వెంకట్ రావు అశోక్ రావు, సత్య ప్రియ పాల్గొన్నారు.

# శివరాత్రి నాటికి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభించాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - రాజన్న ఆలయ అభివృద్ధిపై రివ్యూ

**సూర్య వేములవాడ**

మహా శివరాత్రి నాటికి రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభించాలనిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులతో కలిసి వేములవాడఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ- కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నీచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ




మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వేయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబెద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ- కోరుట్ల, వేములవాడ -వట్టేమ్లకు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష - జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన సేవలు
## - పెరిగిన పిల్లల ఔట్ పేషెంట్ మరియు ఇన్ పేషంట్ వైద్య సేవలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, వీటిని జిల్లాల్లోని అవసరమైన రోగులు వినియోగించుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సామాజిక ఆసుపత్రి నుంచి జిల్లా ఆసుపత్రికి మారిన నేపధ్యంలో వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారని, మౌలిక వసతులు శక్త చికిత్సకు అవసరమైన పరికరాలు అందుబాటులో తెచ్చామని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగం లో 7 వేల 695 ఔట్ పేషెంట్ లు, 838 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లా ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 113 మందికి కంటి, 55 ఆర్థోపెడిక్, 33 జనరల్ శస్త్ర చికిత్స



సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.ఆస్పత్రిలో ప్రారంభించిన డెంటల్ సేవల ద్వారా 193 మంది లబ్ది పొందారని తెలిపారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో పిల్లల విభాగంలో 2 వేల 669 మంది ఔట్ పేషెంట్లు, 291 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని, డిసెంబర్ నెలలో మొత్తం 192 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఆర్థోపెడిక్ విభాగం, కంటి శస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి, డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు, అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని,ఈ సంపూర్ణమైన వైద్య సేవలు అందించినందుకు గాను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా శ్రీధర్ మరియు వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తు, ఈ వైద్య సేవలను పూర్తిగా ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అంధులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి - లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కంటిచూపు లేదని అంధులు బాధపడొద్దని.. దృఢ సంకల్పంతో చదువుకుని ఉన్నత స్థానాల్లో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి పురస్క రించుకొని జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న లూయిస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్



మాట్లాడారు. అంధులు అంటే సానుభూతి చూపకుండా చేయూతనందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల అంధుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.అందుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు రాజయ్య అంధులైన విద్యార్థులకు నోట్ బుక్‌లు అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ ఎంహెచ్ ఓ వెంకటరమణ, డీ డబ్ల్యుఓ సబితా, ఎంసీహెచ్ పీ సనా జువేరి యా, లైన్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు శరత్ కృష్ణ, క్లబ్ సభ్యులు, అందుల సంఘం అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య యోగా సాధనతో ఆరోగ్యంపై పట్టు

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
## - ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధుల నిర్వహణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శని వారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద యోగా కార్యాక్రమాన్ని నిర్వహించి,యోగా నిపుణులచే పోలీస్ అధికారులకు,సిబ్బందికి శిక్షణనిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగ ఒక అలవాటుగా మార్చుకోవాలని అధికారులకు,సిబ్బందికి పిలుపునిచ్చారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో మమైకమై తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో అనేక రకాల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది,అధికారులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, అందువల్ల ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని వెల్లడించారు.ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక,వ్యాయామం,యోగ వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలని,వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు మొగిలి,మధుకర్, శ్రీనివాస్,ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతిని శనివారం డా. ప్రసన్న హరికృష్ణ తన జన్మదినం సందర్భంగా సతీసమేతంగా కలిసి కరీంనగర్ జిల్లాలోని 16 మండలా ల పరిధిలో ఉన్న 180 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న 4655 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఏడు లక్షల ఐదు వేల విలువ చేసే ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్,జామెట్రీ బాక్స్,స్టేషనరీ, బాలికలకు శానిటరీ ప్యాడ్స్ ను అందించాలనే ఉద్దేశ్యంతో కలెక్టర్‌కి అందజేశారు.వీటిని సోమవారం నుండి అన్ని స్కూళ్లకు కలెక్టర్ ఆద్వర్యంలో అన్ని పాఠశాలలకు అందజేయనున్నట్లుగా డా.ప్రసన్న హరిక్రిష్ణ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని 15 మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులంలోని విద్యార్థినులకు (ఒక్కో గురుకులానికి 200 ప్యాడ్లు) శానిటరీ ప్యాడ్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విన్నర్స్ పబ్లికేషన్స్ తరఫున గత 8 సంవత్సరాల నుండి ప్రతీ సంవత్సరం తన జన్మదినం అయిన జనవరి 5న వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యాన్ని వివరించారు.అలాగే కలెక్టర్‌కి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# రహదారి నియమాలు పాటించాలి

## - సీఐ తిరుమల్ గౌడ్

**సూర్య, హుజురాబాద్**



డ్రైవర్లు తప్పనిసరిగా రహదారి నియమాలు భద్రతా సూత్రాలు పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా నియమాలు పాటించాలని, ప్రశాంతమైన మనసుతో డ్రైవింగ్ చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, రోడ్డు ప్రమాదంలో మనకు ఏమైనా నష్టం కలిగితే మన కుటుంబం ఇబ్బందుల పాలవుతుందనే విషయాన్ని డ్రైవర్లు మరిచి పోరాదని అన్నారు. మనం సక్రమంగా వెళ్లిన ఎదుటివారు సక్రమంగా రాకపోయినా ప్రమాదాలు జరు గుతాయని అందువల్ల ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలు తెలిసి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అది అంద రికీ ప్రమాదకరమని అన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కమల, పలువురు పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రబీ సాగు ప్రశ్నార్థకమేనా?

## - హుస్సేన్ మియా వాగు పారేనా? - ముదిరిపోతున్న వరినార్లు - ఆయకట్టు రైతుల్లో ఆందోళన

**సూర్య జూలపల్లి**



పెద్దపల్లి నియోజకవర్గ వరప్రధాయిని హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత ఆయకట్టు కింద వరిసాగు సందిగ్ధంలో పడింది. ఆయకట్టుకు పెద్దాపూర్ పెద్ద చెరువు నుండి నీరు విడుదల కాకపోవడంతో రైతులు వరినార్లు ముదిరి పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. సరైన సమయంలో నాట్లు పడితేనే సరైనదిగుబడులు వస్తాయి. ఆలస్యమైన కొద్దీ దిగుబడి తగ్గుతుందని రైతులు ఆయకట్టుకు నీటి విడుదల కోసం చాతకపక్షుల్లాగా నిరీక్షిస్తున్నారు.గత ఏడాది ఈ పాటికి ఆయకట్టుకు నీరు విడుదల చేశారు.ఈ యేడాది కూడా అలాగే నీరు విడుదల చేస్తారని ఆశించిన రైతులు నిరీక్షణ తప్పడం లేదు. నవంబర్ మాసం చివరలలోనే నార్లు పోసి నీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సన్న రకం వడ్లనే సాగుచేసి ప్రయోజనం పొందాలని ఉద్దేశంతో సన్న వడ్ల నార్లు పోసుకుని 40 రోజులు దాటుతున్న నీరు రాకపోవడంతో సాగు ప్రశ్నార్థకమేన అనే ఆందోళనతో రైతులు దిగులు చెందుతున్నారు.పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల రైతులు వాగు ఒడ్డున మోటర్లు పెట్టుకొని వేల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం వాగులో చుక్క నీరు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చొరవ తీసుకొని పెద్దాపూర్ పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపి పంట పొలాలకు సాగునీరు అందించుటకు కృషి చేశారని రైతులు గుర్తు చేశారు. పెద్దాపూర్ చెరువు నుండి కొద్దిపాటి నీటిని విడుదల చేస్తున్నారని అవి జూలపల్లి బ్రిడ్జి వరకు కూడా ప్రవహిస్తలేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత వేసవిలో ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎస్సారెస్పీ ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ కి చేరుకున్న నీటిని ముఖ్యమంత్రి చొరవతో విడుదల చేయించి నియోజకవర్గ రైతుల మొక్కజొన్న, వరి పంటలను కాపాడిన అపర భగీరథుడుగా రైతులు అభినందించారు. ఇప్పుడు కూడా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి పెద్దాపూర్ పెద్ద చెరువు ఎస్సారెస్పీ నీటితో నింపి పంట పొలాలకు సాగునీరు అందించాలని మండల రైతులు కోరుచున్నారు.

**- ప్రశ్నార్థకంగా హుస్సేన్‌మియా వాగు పరివాహక ఆయకట్టు**
**- కూసుకుంట్ల రవీందర్ రెడ్డి, బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షులు**

పెద్దాపూర్ పెద్ద చెరువు దిగువనే పుట్టిన హుస్సేన్‌మియా వాగు పరివాహక ప్రాంతంలో పంట పొలాలకు సాగునీరు అంది పంటలు పండుతాయా? వాగు పారుతుందా సాగు ప్రశ్నార్థకంగా మారుతుందా ఇది ఆయకట్టు రైతుల ఆందోళన నార్లు నాట్లు వేసే సమయం దాటిపోయింది. ముదురునార్లతో పంట దిగుబడిపై ప్రభావం చూపెడుతుంది. ముందుగా నీటిని విడుదల చేస్తే పంటల దిగుబడి పెరిగేదని ఆలస్యంగా నీరు విడుదల చేస్తే పంటలు వేసుకోవడం ఆలస్యం అవుతుందని.. దీనితో పంటకాలం పెరిగి కోతలు కోసే సమయానికి వడగండ్ల వానలు పడి నష్టపోయే పరిస్థితి వస్తుంది.వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ఇప్పటికైనా నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలి. లేకుంటే రైతులందరం కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

# ఎం.ఈ.వో ఛాయాదేవి సేవలు మహోన్నతమైనవి

## - ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి వాలుక హన్మంతు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల ఎంఈవో గా ధర్మారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ శనివారం నాడు పదవీ విరమణ చేస్తున్న ఫినుమల్ల ఛాయాదేవి సేవలు ఆదర్శనియమనీ, మరువలేనివని ఇంచార్జి జిల్లా విద్యాధికారి మరియు డి.సి.ఈ.బి సెక్రెటరీ వాలుక హన్మంతు ధర్మారం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసి మాట్లాడారు. 1984 సంవత్సరంలో కేవలం 398 రూపాయల వేతనంతో ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన ఛాయాదేవిది సామాన్య మధ్యతరగతి కుటుంభం అనీ,పెద్దపల్లి స్వస్థలం. స్వాతంత్ర్య సమరయోధులైన తండ్రి శంకరయ్య ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి మొదటగా ప్రాథమిక ఉపాధ్యాయురాలిగా పెద్దపల్లి మండలం లోని చందపల్లిలో తన ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించి,తర్వాత జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా,మండల విద్యాధికారిణిగా విద్యారంగంలో ఎనలేని సేవలను అందించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో శ్రమించిందనీ, ప్రధానోపాధ్యాయురాలిగా తను పనిచేసిన జూలపెల్లి, ధర్మారం ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసిందనీ,పని చేసిన ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ క్లాసులు, ప్రేరణా తరగతులు, వ్యక్తిత్వ వికాశ శిక్షణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సాహించారనీ,విద్యాభివృద్ధితో బాటు ప్రతీ సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ భావనలు పెంపొందించిందన్నారు. ఈ సందర్బంగా మండల ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు చాయదేవికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.మాలతిలత మండల నోడల్ ఆఫీసర్ పోతు ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్ కుమార్,ఏ ఏ పి సి చైర్ పర్సన్ లహరి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మాదకద్రవ్యాలు సామాజిక మాధ్యమాలపై అవగాహన సదస్సు

**సూర్య,రాయికల్**



రాయికల్‌లోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో తల్లిదండ్రుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లా డుతూ సమాజంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలపైన అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థి యొక్క అడుగుజాడలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్,మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన అన్నారు. సమాజం కొత్త పోకడలు తొక్కుతున్న తరుణంలో సామాజిక మాధ్యమాలకు పిల్లలు బానిసలు కాకుండా వారికి కావలసినంత ఒక గంట టైము రోజు వారి కేటాయించాలని,వారితో ప్రేమగా మాట్లాడి వారి అభిరుచులకు తగ్గట్టుగా భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు.చదువుతోపాటు పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు సహాయ సహకారాలు అందించా లని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,హెడ్మాస్టర్ రాజేష్,అకాడమిక్ డైరెక్టర్ యజ్ఞశ్రీ, అనిత, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో రామగిరి మండలం నాయకులతో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 9వ తేదీన సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా లో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలానికి చెందిన అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కోర్టు ఆవరణలో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలో చిలగాని భారతి (56) అనే మహిళ శనివారం తెల్లవారుజామున స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణ లోని ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పట్టణంలోని గాంధీనగర్‌లో నివసిస్తున్న చిలగాని సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి ఇంట్లో పడుకున్నారు. తెల్లవారుజామున లేచేసరికి సత్యనారాయణ భార్య భారతి కనపడకసరికి ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు భారతి కోసం వెతుకుతుండగా ఇంటికి సమీపంలోని కోర్టు ఆవరణలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉండడం గమనించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. గాంధీ నగర్ లోనే నివాసం ఉండే గుండా మురళి అనే వ్యక్తి వద్ద తీసుకున్న అప్పును చెల్లించాలంటూ రాత్రి ఇంటికి వచ్చి దూషించాడని, దీంతో మనస్థాపం చెంది తన భార్య ఆత్మహత్యకు పాల్పడినట్టు మృతురాలి భర్త సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మురళిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# కొండగట్టు ఈవోగా కే. వినోద్ బాధ్యతలు చేపట్టారు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవోగా కె వినోద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఈవో రామ కృష్ణారావు సికింద్రాబాద్‌లోని గణేష్ టెంపుల్‌కు బదిలీపై వెళ్లారు. దేవాదాయ ధర్మదాయ కమిషనర్ ఉత్త ర్వుల మేరకు ఉప కమిషనర్ వేములవాడ రాజరా జేశ్వరస్వామి ఈవో కే వినోద్ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ సిబ్బంది స్వాగతం పలికి పూలగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి. సింధు ప్రియా జాతీయస్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 10 నుంచి 12 వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు జాతీయ స్థాయి పోటీలు ఈనెల 6 నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడలో జరిగే 68వ SGF జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది అని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవరావులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఒలాంపియాడ్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య - కథలా పూర్**



మండల స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ టెస్ట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు శనివారం ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. వరలక్ష్మి, సహస్ర మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు రాజు జాదవ్, హరునొద్దీన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, మహేష్, విజయ్, పి టి ఈ రవి తదితరులు ఉన్నారు.

# నేషనల్ హైవే రోడ్డు కోసం ట్రెంచ్ పనులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంచిర్యాల-వరంగల్ హైవే కోసం రామగిరి మండలం ఆదివారం పేట గ్రామం వద్ద భూములకు ట్రెంచ్ నిర్మాణం చేప ట్టారు. పంటలు వేయ కుండా ముందస్తుగా అధికారులు ట్రెంచ్ వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, ఆర్ఐ కె.మహేష్, రవిశంకర్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ పెద్ద దేవుడు బంగారు మల్లన్న

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ఆధ్యాత్మిక జీవనంలో జానపద ఇతిహాసం ఎంతో ప్రధానమైనది. ఎక్కువ కులాల్లో సంబంధిత కులదేవతల ప్రాశస్త్యం అంతా జానపద చరిత్రతోనే ముడిపడి ఉన్నది లిఖిత సాహిత్యంతో సంబంధం లేకుండా కేవలం కొలువు పాటల ద్వారా ఒగ్గు కథల ద్వారా పూజలు నిర్వహిస్తూ దేవుళ్ళ చరిత్రలను ప్రజలకు వినిపిస్తూ తరతరాలుగా జానపద పూజారులు లేదా ఒగ్గు పూజారులు ఆ దేవుల చరిత్రను ప్రజలకు అందిస్తూ ఈ ఆచార వ్యవహారాలను పటిష్టంగా ఉంచడానికి వారు విశిష్టమైన సేవలు చేస్తున్నారు. ఆ ఇతిహాసం ప్రసాదించిన దేవుళ్లలో మల్లన్న స్వామి ఒకరు. ఈయననే మల్లికార్జునుడిగా కొలుస్తారు శివుడి అంశగా ఈ మల్లన్నను భక్తులు వివిధ కథలతో కొనియాడుతూ కులదేవునిగా భావించి మహోన్నతమైన భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. తెలంగాణ ప్రాంతంలో పెద్ద దేవుడు అంటే మల్లన్నని అని చెప్పుకోవచ్చు. మైలారు దేవుడు మల్లన్న, మల్లిఖార్జునుడు, మల్హరరాయుడు, ఖండేరాయుడు, ఖండోబా, మున్నీశ్వరన్ అని పిలువబడుతాడు. మైలారుదేవుణ్ణి తెలంగాణలో మల్లన్న, కర్ణాటకలోమల్లారి, మార్తాండ భైరవ, మహారాష్ట్రలో ఖండేరావు, ఖండోలా, మల్లుఖాన్ అని కూడా పిలుస్తారు. శివుడి భైరవ అంశనే మల్లన్న దేవుడని ప్రతీతి. మల్లన్నకు మార్తాండ భైరవుడు అనే పేరు కూడా ఉంది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా ఈ మల్లన్న ఆలయాలు మనం దర్శించవచ్చు. మల్లన్న దేవుడు అనగానే మనందరికీ స్మరించే మొదటి క్షేత్రం కొమురవెల్లి.కొమురవెల్లి గ్రామాన్ని ఒకప్పుడు కుమారవెల్లిగా పిలిచేవారట. ఆ పేరు రాను రానూ 'కొమురవెల్లి'గా మారిందని స్థానికులు చెబుతారు. ఈ ఆలయం దాదాపు 600 సంవత్సరాలకు పూర్వం నుంచే ఉంది.ఖండోబా' ఆలయ పూజారికి స్వామి కలలో కనిపించి కొమురవెల్లిలోని పర్వత గుహలో వెలిశానని చెప్పడంతో, ఆ పూజారి ఇక్కడికి వచ్చాడనీ, అక్కడ నిజంగానే శివలింగం ఉండటంతో పూజలు చేయడం మొదలు పెట్టాడనీ కథనం. తరువాత ఆ శివలింగంపై పుట్ట పెరిగిందనీ, ఆ పుట్ట మట్టితోనే ఖండోబా స్వామి రూపంలోని విగ్రహాన్ని తయారు చేశారనీ ఆలయ అర్చకులు చెబుతారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా స్వామివారి పాదాల దగ్గర ముగ్గురు రాక్షసుల తలలుంటాయి. శివుడికి గంగా, పార్వతుల్లా ఇక్కడి స్వామికి బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ అనే ఇద్దరు భార్యలున్నారు. ఎంతో ప్రశాంతతకు నిలయమేనా ఈ ఆలయం సిద్దిపేట జిల్లాలో కరీంనగర్ హైదరాబాద్ హైవేల మధ్య ఉంది. ఇక రెండవది అయినవోలు.. ఐలేని, అయ్యన్నవోలు, ఐలేను ఇలా రకరకాల పేర్లతో పిలువబడుతున్న ఈ ప్రాంత ఆలయం క్రీస్తుశకం 1090 సంవత్సరంలో నిర్మించబడిందని చరిత్ర చెబుతుంది అక్కడి ఊర గుట్ట మీద నుంచి దిగివచ్చిన ఖండేళ్లు రాయుడే ఇక్కడి మల్లన్నగా వెలిశాడని ప్రజల నమ్మకం. లింగం నంది తో పాటు వివిధ ఆయుధాలు ఆభరణాలు ధరించిన మల్లన్న దేవుని ఆలయం అద్భుతమైన శిల్పసంపదతో నిర్మించబడిన ఈ ఆలయం కాకతీరుద్రుని సేన అని అయ్యన్నప్రోలు నిర్మించాడని చరిత్ర ఇది వరంగల్ జిల్లా శివార్లలో ఉంది. ఇక మూడవ మల్లన్న గుడిగా ప్రసిద్ధిగాంచింది ఓదెల ఒకప్పుడు దండకారణ్యంగా ఉన్న ప్రాంతంలో ఓదెలు అనే ఒక రైతు వ్యవసాయం చేస్తుండగా పుట్టపై నుంచి వెళ్లిన తన నాగలి తాకి ఒక శివలింగం బయటికి వచ్చిందట ఆ వచ్చిన శివలింగమే ఓదెల మల్లికార్జునుడిగా ఉంటాడని ఆ భక్తునికి ఆశరీరవాణి తెలిపిందట. అలా వెలసిన స్వామివారికి భ్రమరాంబికా దేవిని క్షేత్రపాలకుడిగా వీరభద్రస్వామిని ప్రతిష్టించి ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు నిర్వహిస్తున్నారు ఇది ఎంతో శక్తివంతమైన ఆలయంగా భక్తులు భావిస్తారు కరీంనగర్ జిల్లాలో మల్లన్నను కులదేవునిగా భావించే భక్తులు కొమురవెల్లి, అయినవోలు,ఓదెలలను అత్యంత ప్రసిద్ధంగా కొనియాడుతారు. కొందరైతే ఒకేరోజు నిద్రతీయకుండా ఈ మూడు క్షేత్రాలను దర్శించడం మహా భాగ్యం అని కూడా యాత్రలు చేస్తారు. ఇవే కాకుండా తెలంగాణ ప్రాంతంలో ఇంకొన్ని మల్లన్న క్షేత్రాలు ఉన్నాయి.వాటిలో గట్టు మల్లన్న (వరంగల్), మైలారం మల్లన్న, వేలాల,గట్టు (మంచిర్యాల), పెద్దపురం(జగిత్యాల జిల్లా), కోనెపల్లి (ఇందూరు),లొద్ది మల్లన్న(నాగర్ కర్నూలు), రేకుల కుంట(సిరిసిల్లా), పెద్దగట్టు (సూర్యాపేట), బుజ్జి మల్లన్న (నిర్మల్) కత్తెర శాల మల్లన్న (సిరిసిల్ల) శ్రీశైలం, నాందేడ్, వేములవాడలు ఇవే కాకుండా వీరభద్ర స్వామిగా కొలువబడుతున్న,కొత్తకొండ, కురవి, ధర్మపురి, ఇందూరులు ప్రధానమైన మల్లన్న క్షేత్రాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఉన్నాయి.



**- కొత్త అనిల్ కుమార్**

## దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**- హనుమాన్ దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం**
**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ కింద ఉన్న దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ఈవో సుధాకర్ నిర్వహించారు. చైర్మన్ గా కొలిపాక శంకర్, కమిటీ డైరెక్టర్లగా పున్నం చందర్, ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్, మాచర్ల నరేష్, ఎర్ర మధులత, గాలిబ్ రాజేందర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, వేములవాడ ఆలయం లాగానే ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలోనే వాటికి కూడా కమిటీ నియామకం జరుగుతుందని అన్నారు. కొన్నేళ్లుగా పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్ దేవాలయ పాలకవర్గం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుదీరిందని, ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకు వచ్చారని, వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి మృతి, బీ ఆర్ ఎస్‌కు తీరని లోటు

**- మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి(45) గుండె పోటుతో మరణించిన వార్త తెలుసుకుని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికోసం కృషి చేసిన మంకు శ్రీనివాసరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. చిగురుమామిడి మండల రెడ్డి జేఏసీ ప్రధాన కార్యదర్శి నవపేట నివాసి మంకు శ్రీనివాస్ రెడ్డి అట్టర్ మరణం చెందిన విషయం తెలుసుకొని రెడ్డి సంఘం నాయకులు వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జేఏసీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా రమణరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, విద్యార్థి నాయకుడు బోయిని మనోజ్,గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, వేణు, నారాయణ,మాజీ సర్పంచ్లు ముప్పిడి నర్సింహా రెడ్డి, బోయిని శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు.

## సిఎం కప్ బాక్సింగ్ పోటీలో సైనిక్ విద్యార్థికి కాంశ్య పథకం

**సూర్య, చొప్పదండి**

హైదరాబాద్‌లో జరుగుతున్న సిఎం కప్ బాక్సింగ్ పోటీలలో చొప్పదండి మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్‌కు చెందిన విద్యార్థి కే.నరేష్ కాంశ్య పతకం గెలుచు కున్నట్లు డైరెక్టర్ కేసీ రావు తెలిపారు.46-48 కిలోల విభాగంలో ఈ కాంశ్య పతకం గెలుచుకోగా నరేష్ తో పాటు బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ ను పాఠశాల డైరెక్టర్



కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళ హస్తి, శ్రీనివాస్ ఎస్పీపీ, ప్రమోద్ రాజు జవీపీ, సిబ్బంది అభినందించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ర్యాంకులు పొందిన వారికి నగదు పారితోషికం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ హైస్కూల్‌లో 10 వ తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులకు 2023 - 2024 విద్యాసంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 10 వ తరగతి లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 15000 వేలు, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 7500 రూపాయల చొప్పున, పై చదువుల అవసరాల నిమిత్తం నగదు పారితోషికం ఇవ్వడానికి చింతల శ్యామ్ సుందర్ రెడ్డి - నిర్మల దంపతుల కుమారుడు, కోడలు చింతల కిరణ్ రెడ్డి - విష్ణుప్రియ నిర్ణయం తీసుకున్నారు. 2023 - 2024 గత సంవత్సరంలో ర్యాంకు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మామిడాలపల్లి హైస్కూల్ ఆవరణలో జనవరి 26న జెండా వందనం అనంతరం జరిగే సమావేశంలో అందజేయడానికి ఎంఈఓ, హెచ్ఎం ల అనుమతి తీసుకున్నారు.

## పేదలకు అండగా ప్రభుత్వం

**సూర్య, హుజురాబాద్**



నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు పది లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోబోటిక్ టెక్నాలజీతో అనేక ప్రయోజనాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

నూతన సాంకేతిక విజ్ఞానము భవిష్యత్తును శాసిస్తుందని, రోబోటిక్ టెక్నాలజీతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వెంకటేశ్వర్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రతి పని ఆటోమేషన్ అవుతుందని, రోబోటిక్ టెక్నాలజీ విరివిగా వాడుతారని, ప్రతి పనిని ఆధునిక పరిజ్ఞానం కల పరికరాలతో సులభముగా చేస్తారని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీని మిషన్ లెర్నింగ్ ను విరివిగా వాడుతారని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ నూతన విజ్ఞానముతో విద్యార్థులు ప్రాజెక్టులు చేయాలని, అందుకు కళాశాల సహకరిస్తుందని వివరించారు. ఈ వర్క్ షాప్ లో డీన్ డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, ఎం. సుభద్ర, డి. రవి, ఆర్. రాజశేఖర్, జి. రాధిక, పి. రేఖ, ఆర్. పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై పోరాటం

**సూర్య, హుజురాబాద్**



ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని తెలంగాణ రాష్ట్ర లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులను ఆయన సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ గెలుపే నా జయం అనే నినాదంతో ముందుకు పోతున్నానని, ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై త్వరలోనే ఒక మేనిఫెస్టో రూపొందించి విడుదల చేస్తానని తెలిపారు. గ్రాడ్యుయేట్స్ అందరూ రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలపై ప్రైవేట్, జూనియర్, డిగ్రీ కళాశాలల, ప్రైవేట్ పాఠశాలల లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై గత 18 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తున్నానని గుర్తు చేశారు. స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల మద్దతు తనకి ఇచ్చారని అన్నారు. మేధావి వర్గం ఆచితూచి సమస్యల పరిష్కారం కోసం ఎవరైతే పోరాడుతారో ఆలోచన చేసి మీ అభ్యర్థి అయినా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, పత్తి రాజిరెడ్డి, వేణుమాధవ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, స్వాతి, జగన్, ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ నిధి పెంచడం పట్ల నాయకుల హర్షం

## - పలు గ్రామాల్లో పిఎం మోడీకి పాలాభిషేకం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని రామాజీపేట మైతాపూర్ గ్రామాలలో ప్రధానమంత్రి మోడీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. 2025 కొత్త సంవత్సరం లో రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన నిధి కింద సంవత్సరానికి ?10,000 కు పెంచుతూ జీవో మంజూరు చేసినందుకు గాను భారతీయ జనతా పార్టీ రామాజీపేట్, మైతాపూర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ,ఎంపీ ధర్మపురి అరవింద్ గారు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు



చేశారని,రైతులకు అండగా నిలుస్తున్నారని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట గ్రామ మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మండల ఉప అధ్యక్షుడు కోల శంకర్, గ్రామ సీనియర్ బూత్ అధ్యక్షులు ఎనుగంటి నాగరాజ్,బోయినీ నరేందర్,పల్లికొండ రవి కిరణ్, గ్రామ సీనియర్ నాయకులు అయిన్లేని ఎర్ర రెడ్డి, ఇద్దాం స్వామి రెడ్డి,ఆర్మూరు నరేందర్,ఇద్ధం గంగారెడ్డి,అంబల్ల అర్జున్ రెడ్డి,గోనే సోమయ్య, కనికరం రాజేష్,నేతుల తిరుపతి,ఆర్మూర్ రవి, బొడ్డుపల్లి రామ్,ఎనుగంటి అంజిత్,ఎనుగంటి మహి,గురు రాజు,కంటే భూమేష్, పాల్గొని పాలాభిషేకం చేశారు. మైతాపూర్ బిజెపి గ్రామ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ,గ్రామ సీనియర్ నాయకులు శివనీతికిష్టయ్య,క్యాసనూరి జగదీశ్వర్,పాలడుగు లింగారెడ్డి బాలపల్లి ఆనందం, మోత్కూరి చిన్న కిష్టయ్య,శివ నీతి అమరేందర్,దేశ వేణి శ్రీనివాస్,గంగారెడ్డి,రాయి రాజు,భేతి సత్యనారాయణరెడ్డి,మహేష్, రాజశేఖర్, లింగారెడ్డి,బాపురెడ్డి,సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

## - రూ. 4లక్షల ప్రొసీడింగ్ కాపీ అందజేత

**సూర్య, మల్లాపూర్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రతీ ఇంటికి అవగాహన కల్పించాలని బిజెపి పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవపేట్ గ్రామంలో మున్నూరు కాపు రైతు మిత్ర సంఘ భవనం నిర్మాణం కోసం ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన నిధులు రూ. 4లక్షల ప్రొసీడింగ్ కాపీ ని సంఘ సభ్యులకు శనివారం అందజేసారు. ఈ సందర్భంగా స్థానిక ఎలక్షన్ లో బిజెపి గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు



పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అర్హుల లబ్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ.. సంఘ భవన నిర్మాణానికి నిధులు కల్పించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వద్దేపల్లి శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బిజెపి మహిళా జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మల్లాపూర్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు దేశెట్టి భూమేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిరంజన్, బూత్ అధ్యక్షులు దేశెట్టి కిరణ్, సూది దేవేందర్, మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చిట్యాల రాజేష్, ఉపాధ్యక్షులు శేఖర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లుగారి నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు... ‘తెలుగు వెలుగు నంది పురస్కారం’..

## - స్వామి వివేకానంద జయంతి 2025 జాతీయ అవార్డుకు ఎంపిక

## - ఈనెల 11న హైదరాబాదులో అవార్డు ప్రధానం



**సూర్య, గంభీరావుపేట**

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా 2025 సంవత్సరమునకు గాను సామాజిక సేవారంగంలో 46 సంవత్సరాల నుండి విశిష్ట కృషి చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సయ్య గౌడ్ కు' తెలుగు వెలుగు నంది పురస్కారం ' జాతీయ అవార్డును తెలుగు వెలుగు సాహితి వేదిక ప్రకటించింది. విద్యార్థి దశ నుండి సేవకార్యక్రమాల్లో పాల్గొంటూ అన్నివేళల్లో నిరుపేదలకు అండగా విద్యార్థులకు తోడుగా వేలాది మంది విద్యార్థులకు విద్యా సేవలు యువకులకు చైతన్య స్ఫూర్తిగా మహిళలకు వికాస దిక్సూచిగా అభాగ్యులకు అండగా నిలుస్తూ సేవయే పరమావధిగా భావించి, ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్న నర్సయ్య గౌడ్ కు విశిష్ట సేవాలకు గుర్తింపు లభించింది. 19 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి




ఎలాంటి సహాయం తీసుకోకుండా ఇప్పటివరకు రెండు వందలకు పైగా అనాధ అభాగ్య వృద్ధులకు ఆశ్రయం కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు వేల మొక్కలు నాటి సంరక్షించడం, నిరుపేద కుటుంబానికి చెందిన వారు మరణిస్తే బియ్యం కిరాణా సామాగ్రి పంపిణీ,. 57 సార్లు రక్తదానం చేసి ప్రాణాలను నిలబెట్టారు. వందలాది నిరుపేదలకు వైద్య సేవలు ఆపరేషన్లు చేయించారు. సుమారు 59 మంది అనాధ శవాలకు దహన సంస్కారాలు చేసిన నర్సయ్య గౌడ్ కు మానవతా విలువలకు ప్రోత్సహింపుగా ఈఅవార్డును బహూకరించన ున్నారు. జనవరి 11న హైదరాబాదులో నర్సయ్య గౌడ్ నంది పురస్కారం అందుకోను న్నారు. నర్సయ్య గౌడ్ కు నంది అవార్డు రావడం పట్ల పలువురు సేవా భావం గల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ముదురుతున్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు వివాదం...?

**సూర్య, బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలు దళిత సంఘాల నాయకులు ఉపక్రమించగా కొన్ని కుల సంఘాలు అడ్డుకున్నట్టు తెలిసింది. దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిందే అని పట్టు పట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులకు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటున్న కుల సంఘాల నాయకులపై ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న పురాతన ప్రభుత్వ పాఠశాలను తొలగించారు. ఆ స్థలంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దళిత సంఘాల నాయకులు ప్రతిపాధించగా పలు కుల సంఘాలు అడ్డుకోవడంతో వివాదం తారాస్థాయికి చేరినట్టు ప్రచారం జరుగుతుంది.

# విద్య, వైద్య రంగ అభివృద్ధికి కృషి చేస్తా

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి ఎన్ రావు

**సూర్య-కోరుట్ల**

విద్య, వైద్య రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు అన్నారు. శని వారం పట్టణంలోని ఐ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించి నట్లయితే విద్య, వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే గ్రామీణ, పట్టణాల మధ్య అభివృద్ధి,అసమానత, జీవన ప్రమాణ వ్యత్యాసాలు, వివిధ రంగాల్లో అవసరమైన ఆర్థిక పెట్టుబడి, విద్యా విధానంలో శిక్షణ నైపుణ్యం కల్పించి ఉద్యోగాల సృష్టి కోసం చదువుకున్న యువతకు అండగా ఉంటానన్నారు.

# సాదా సీదాగా...సరదాగా కాసేపు....

**సూర్య, సెంటినరీ కాలనీ**



సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజల్లోకి వస్తే ఎప్పుడు బిజీగా గడుపుతారు. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా ఉంటుంది. కొద్దిసేపు ఎక్కడైనా సరదాగా ఉండేందుకు ప్రయత్నించినా సమయం దొరకదు. కానీ ఇక్కడ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కాసేపు సరదాగా స్థానిక నాయకులు, ప్రజలతో ముచ్చటించారు. రామగిరి మండలం సెంటనరి కాలనీలో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ఫ్రెండ్స్ కేఫ్ లో సాధారణ వ్యక్తిలా టీ తాగుతూ ముచ్చటించారు.

# 21లక్షల విలువ గల రాగి వైరు చోరీ

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ శివారు లో గల మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ లో 21,54,000 రూపాయల విలువ గల సింగిల్ కోర్ రాగి వైర్లు, రాగి బస్ బార్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు పోలీస్ లు తెలిపారు. ఎస్ ఐ అనూష తెలిపిన వివరాలు ప్రకారం మెగా ఇంజనీరింగ్ కంపెనీ లో 21 లక్షల విలువ గల రాగి వైర్ భారీ చోరీ జరిగినట్లు ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# నేడు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ భీమేశ్వరాలయంలో లోక కళ్యాణార్థం పుష్య శుద్ధ షష్టి ఆదివారం (పుష్యార్కం) పర్వదినం రోజున వేములవాడ నగర బ్రాహ్మ ణ కుటుంబాల ఆధ్వర్యంలో అశ్వత్థ నారాయణ సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారికి లోక కళ్యాణార్థం సహస్ర మన్యుసూక్త అభిషే కము, హవనము నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందే శం శ్రీ భీమేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలి

## - బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్

**సూర్య, గంభీరావుపేట**

రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇండ్లు లేని పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని పాత బకాయిలను విడుదల చేయాలని నిర్మాణం కొరకు స్థలం లేని పేదలకు ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి ఇండ్లు మంజూరి డిమాండ్ చేశారు.

# దివ్యాంగురాలికి అండగా నిలిచిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగురాలు పట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి అండగా నిలిచాడని కాంగ్రెస్ శ్రేణులు తెలి పారు. మండల కేంద్రానికి చెందిన గొట్టే సుమలత పుట్టుకతోనే వికలాంగురాలు,ఉన్నతమైన చదువు చదివిన కూడా ఉపాధి లేక తనకి వచ్చే పింఛను డబ్బులతో వృద్ధులు అయిన తన తల్లిదండ్రులను చూసుకుంటూ ఇంట్లోనే ఉంటుంది. ఇటీవల సుమలత కెకె మహేందర్ రెడ్డికి తన దీన పరిస్థితిని తెలుపగా వెంటనే స్పందించిన కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కి విషయం తెలుపగా సిస్టం ఆపరేటర్‌గా ఉద్యోగం కల్పించాడు. తనకు అండగా ఉండి ఉద్యోగ భరోసా కల్పించినం దుకు సుమలత కెకె మహేందర్ రెడ్డికి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకి,విషయాన్ని కెకె మహేందర్ రెడ్డి కి తెలిపిన ఏళ్ల బాల్ రెడ్డికి,గజ్జెల రాజు,గుండెల్లి శ్రీనివాస్,ఉచ్చిడి బాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మట్టి నమూనాలతో రైతులకు ప్రయోజనాలు

## - మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్

**సూర్య, వేములవాడ**

వేములవాడ మున్సి పల్ పరిధిలోని కొనయపల్లిలో మట్టి నమూనాల పైన అవగాహన కార్య క్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ శనివా రం నిర్వహించారు.